ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, ఉత్తర మాసిడోనియా మధ్య ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించాలని వ్యాపార వర్గాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

2. పార్లమెంట్ సమావేశాలలో అంతరాయం కలిగించేందుకు కాంగ్రెస్ పార్టీ , రాహుల్ గాంధీ విద్యార్థులను రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు.

3. భారతదేశం ఆతిథ్యమిస్తున్న మూడు రోజుల బ్రిక్స్ ఆరోగ్య మంత్రుల సమావేశం ఈరోజు నుండి చండీగఢ్‌లో ప్రారంభమవుతుంది.

4. రాగల రెండు రోజుల పాటు గుజరాత్, తూర్పు రాజస్థాన్, మధ్య మహారాష్ట్రలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

## PRESIDENT - NORTH MACEDONIA

భారత్, ఉత్తర మాసిడోనియా మధ్య ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించాలని , కేవలం వాణిజ్యానికే పరిమితం కాకుండా పెట్టుబడులు, సాంకేతికత, ఆవిష్కరణల ఆధారంగా దీర్ఘకాలిక భాగస్వామ్యాలను పెంపొందించుకోవాలని వ్యాపార వర్గాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ఉత్తర మాసిడోనియా రాజధాని స్కోప్జే లో జరిగిన 'భారత్-ఉత్తర మాసిడోనియా బిజినెస్ ఫోరమ్' సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగించారు. ఉత్తర మాసిడోనియాలో

భారత రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి అని , ఇది ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత ద్వైపాక్షిక వాణిజ్యం ఇరు దేశాల మధ్య చాలా తక్కువగా ఉందని , ఈ దశాబ్దం ముగిసే నాటికి దీనిని రెట్టింపు చేయవచ్చని ముర్ము ఆశాభావం వ్యక్తం చేశారు.

బైట్ ... రాష్ట్రపతి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు స్కోప్జేలోని 'మదర్ థెరిసా మెమోరియల్'ను సందర్శిస్తారు. అనంతరం స్కోప్జే మ్యూజియంలో అధ్యక్షురాలు దవ్ కోవా, స్కోప్జే మేయర్‌తో కలిసి రాష్ట్రపతి ముర్ము.. జాతిపిత మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత ఐరోపాలోనే అత్యంత లోతైన, పురాతనమైన, ప్రపంచ వారసత్వ ప్రదేశమైన 'ఓహ్రిడ్ సరస్సు' ను కూడా సందర్శిస్తారు.

**NSD**

**PRADHAN - CONGRESS PROTEST**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో అంతరాయం కలిగించేందుకు కాంగ్రెస్ పార్టీ , లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విద్యార్థులను రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నారని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ప్రధాన్... రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసన ప్రదర్శనలు చేయడం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించారని , భద్రతా నిబంధనలను బేఖాతరు చేశారని విమర్శించారు. నీట్ అంశంపై సమగ్ర చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపినప్పటికీ , కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య చర్చ కంటే రాజకీయ ప్రదర్శనలకే ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపడం వారి ఉద్దేశం కాదని , కేవలం రాజకీయ ముఖ్యాంశాలలో నిలవడం కోసమే సభా సమయాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు.

నీట్ అంశంపై పార్లమెంట్ వేదికగా చర్చించడానికి , యువత ఆందోళనను పరిష్కరించడానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని విద్యాశాఖ మంత్రి స్పష్టం చేశారు. దేశంలోని విద్యార్థులను రాజకీయ ప్రచారాలకు పావులుగా వాడుకోవడం సరికాదని , వారికి కావలసింది భరోసా, సమస్యల పరిష్కారం, బాధ్యతాయుతమైన ప్రవర్తన అని ఆయన చెప్పారు.

**NSD**

**BJP- CONGRESS PROTEST**

లోక్ కల్యాణ్ మార్గ్ వద్ద లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరసన తెలపడంపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా విమర్శించింది. ఆయన ప్రవర్తన ఎంతమాత్రం తగనిదని , తీవ్రంగా ఖండించదగినదని పేర్కొంది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్.. ఈరోజు జరిగిన ఘటన దురదృష్టకరమని, ఇది భారతదేశ రాజకీయ చరిత్రలోనే ఒక చీకటి రోజని అభివర్ణించారు. పార్లమెంట్‌లో ఎలాంటి చర్చకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయాన్ని ఆయన స్పష్టం చేస్తూ , కాంగ్రెస్‌తో సహా విపక్ష పార్టీలు సభలో చర్చకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజలందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైపే ఉన్నారని నితిన్ నబిన్ ధీమా వ్యక్తం చేశారు.

బైట్ ... నితిన్ నబీన్

NSD

**GOVT OPPOSITION NEET ISSUE**

నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై  నిన్న సాయంత్రం ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ సమీపంలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**NSD**

**PARLIAMENT**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో ప్రతిపక్షాల నిరసనల కారణంగా వరుసగా రెండో రోజై న నిన్న కూడా ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నీట్ పరీక్ష పేపర్ లీక్, ఇతర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆందోళనల కారణంగా ఉభయ సభలు మూడు సార్లు వాయిదా పడ్డాయి. ఈ గందరగోళం కారణంగా ఉభయ సభలలోనూ ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్ నిర్వహించడానికి వీలు పడలేదు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా , ఆ తర్వాత ప్రిసైడింగ్ అధికారులు సభలో శాంతిభద్రతలను కాపాడుతూ ముందస్తుగా నిర్ణయించిన కార్యక్రమాలను కొనసాగించేందుకు సహకరించాలని నిరసనకారులను పలుమార్లు కోరారు. అయినప్పటికీ గందరగోళం సద్దుమణగకపోవడంతో సభను రోజంతటికీ వాయిదా వేయాల్సి వచ్చింది. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. రాజ్యసభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించడంతో సభ వాయిదా పడింది.

**NSD**

**BRICS HEALTH MINISTERS MEETING**

భారతదేశం ఆతిథ్యమిస్తున్న మూడు రోజుల బ్రిక్స్ ఆరోగ్య మంత్రుల సమావేశం ఈరోజు నుండి చండీగఢ్‌లో ప్రారంభ మవుతుంది. ఆరోగ్య భద్రత , డిజిటల్ హెల్త్ , నాణ్యమైన ఆరోగ్య సేవలను అందరికీ సమానంగా అందించడం వంటి అంశాలపై సహకారాన్ని పెంపొందించుకోవడానికి బ్రిక్స్ సభ్య దేశాల ఆరోగ్య మంత్రులు , ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. "స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే ప్రధాన ఇతివృత్తంతో ప్రపంచ ఆరోగ్య ప్రాధాన్యతలపై ఉమ్మడి చర్యలను ముందుకు తీసుకెళ్లడానికి భారతదేశం కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ మీడియాతో పేర్కొన్నారు. ఈ మంత్రిత్వ స్థాయి సమావేశంలో ఆరోగ్య భద్రత, డిజిటల్ హెల్త్, అందుబాటు ధరలకే మందుల లభ్యత, సాంప్రదాయ, సమగ్ర వైద్య విధానాలు , క్షయవ్యాధి నిర్మూలన , మానసిక ఆరోగ్యం , పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థల బలోపేతం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు ఆమె వివరించారు.

**NSD**

**IMD**

రాగల రెండు రోజుల పాటు గుజరాత్ , తూర్పు రాజస్థాన్, మధ్య మహారాష్ట్రలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రాబోయే మూడు రోజుల పాటు అస్సాం , మేఘాలయ, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, విదర్భ, పశ్చిమ రాజస్థాన్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన బలమైన గాలులు వీచే వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది.

**NSD**

## VP TAMIL NADU

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు తమిళనాడులోని కోయంబత్తూరు , తిరుప్పూర్ జిల్లాలలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా , కోయంబత్తూరులోని GKNM కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. అనంతరం తిరుప్పూర్ జిల్లా , అవినాశిలో ఉన్న ప్రసిద్ధ అవినాశి లింగేశ్వర శివాలయాన్ని కూడా ఉప రాష్ట్రపతి సందర్శిస్తారు.

NSD

**SHUKLA MP-II 22.07.2026**

## PRESIDENT - NORTH MACEDONIA

President Droupadi Murmu has called for expanding India-North Macedonia economic ties, urging businesses from both countries to move beyond trade and forge long-term partnerships based on investment, technology, and innovation. Addressing the India-North Macedonia Business Forum in Skopje, President Murmu said her visit, the first-ever by an Indian President to North Macedonia, reflects India's strong commitment to strengthening relations. She noted that the current trade volume represents only a fraction of its potential, expressing confidence that bilateral trade could be doubled by the end of this decade. President Murmu identified key sectors for cooperation, including digital innovation and artificial intelligence, pharmaceuticals and healthcare, agro-processing, and green energy. She

invited North Macedonia to collaborate with India on Digital Public Infrastructure, highlighting the success of India's UPI platform in promoting financial inclusion. Our correspondent covering the President's visit to North Macedonia has filed this report:

**(SUBHASHREE VC)**

**President Murmu said India's pharmaceutical industry is well placed to invest in North Macedonia through joint manufacturing of medicines and medical devices for the wider Balkan and European markets. She also encouraged partnerships in food processing, cold-chain logistics, renewable energy, artificial intelligence, cyber security and start-up ecosystems. The President invited North Macedonia to join initiatives such as the International Solar Alliance, the Coalition for Disaster Resilient Infrastructure and the Global Biofuels Alliance. She also extended an invitation to participate in the World Audio Visual and Entertainment Summit (WAVES) to be held in India next year, *SUBHASHREE, AKASHVANI NEWS, NORTH MACEDONIA*.**

Concluding her address, President Murmu urged businesses, investment agencies, and industry bodies of both countries to build enduring partnerships through technology transfer, joint ventures, and local value creation. She also expressed confidence that the Business Forum would open new avenues for economic cooperation between India and North Macedonia.

President Murmu will visit the Mother Teresa Memorial in Skopje today. She will be accompanied by her counterpart Gordana Siljanovska-Davkova. President Murmu will also visit the Skopje Museum where she, along with Ms. Davkova and the Mayor of Skopje, will unveil a bust of Father of the Nation Mahatma Gandhi. The President will also visit Lake Ohrid with her Macedonian counterpart and the Mayor of Ohrid. A World Heritage Site, Lake Ohrid is one of Europe's deepest and oldest lakes, featuring a unique aquatic ecosystem with more than 200 endemic species.

**CB/SUBHASHREE/NORTH MACEDONIA/MAIL/0409**

**SANJIO EP I 21.07.26**

**ADD GOVT OPPOSITION NEET ISSUE**

Senior Congress leaders Rahul Gandhi and Priyanka Gandhi, Samajwadi Party leader Akhilesh Yadav and other opposition party members

were detained by Delhi Police this evening during a protest near Lok Kalyan Marg over NEET paper leak issue.

**<><>Suparna/Anand/2032**

**BAIG::AK NP-I 21.07.2026**

**PRADHAN - CONGRESS PROTEST**

Union Education Minister Dharmendra Pradhan has accused the Congress and Leader of the Opposition in Lok Sabha, Rahul Gandhi, of using students as political tools to create disruption during the Monsoon Session of Parliament. In a social media post, Mr. Pradhan stated that Mr. Gandhi and other Congress leaders staged a protest outside the Prime Minister's residence, causing inconvenience to the public and disregarding established security protocols. Mr. Pradhan added that even after the Government conveyed its readiness for a comprehensive discussion on the NEET issue, the Congress chose political spectacle over democratic debate. He alleged that their objective was never solutions for students; it was disruption for political headlines. The Education Minister asserted that the Narendra Modi Government remains fully committed to discussing the NEET issue and addressing every genuine concern of the youth on the floor of the House. He added that the students of the country deserve far better than being treated as props in a political campaign, emphasizing that they deserve certainty, solutions, and responsibility.

**Shivang/Anand/ 0201 HRS**

**BAIG: AK NP-I 21.07.2026**

**BJP- CONGRESS PROTEST**

BJP today criticized Leader of Opposition in Lok Sabha Rahul Gandhi for staging a protest at Lok Kalyan Marg, saying that the conduct displayed by him is entirely unbecoming and condemnable. Talking to the media in New Delhi, BJP President Nitin Nabin said that today's incident is unfortunate and termed it a dark day in India's political history. He also said that when the government accepted the conditions of the Congress on the NEET paper leak issue, LoP Rahul Gandhi backtracked from his earlier demand, which reflects his immaturity. Mr. Nabin also appealed to the opposition parties, including the Congress, stating that the government is ready for any kind of discussion in Parliament. He added that the people of the country stand with Prime Minister Narendra Modi.

**(Byte- Nitin Nabin)**

**https://x.com/ians_india/status/2079602304966439087**

**<><>AMAN/ANAND/2233 HRS**

**22.07.2026**
**VP TAMIL NADU**

Vice-President CP Radhakrishnan will visit Coimbatore and Tiruppur in Tamil Nadu today. The Vice President's Secretariat informed that during the visit, Mr Radhakrishnan will grace the inauguration of the GKNM College of Nursing in Coimbatore as the Chief Guest. The Vice President will also visit the Avinashi Lingeshwarar Shiva Temple in Avinashi, Tiruppur.

**CB/Rohan/0433**

**SHUKLA** **MP-I** **22.07.2026**

**BRICS HEALTH MINISTERS MEETING**

India will host a 3-day meeting of BRICS Health Ministers in Chandigarh beginning today. It will bring together Health Ministers and senior health officials from BRICS member countries to deepen cooperation on health security, digital health, pandemic preparedness and equitable access to quality healthcare. Union Health Secretary Punya Salila Srivastava told media persons that the meeting reflects India's commitment to advancing collective action on key global health priorities through the guiding theme of "Building for Resilience, Innovation, Cooperation and Sustainability. She emphasized that discussions during the Ministerial Meeting will focus on strengthening cooperation in areas such as health security, pandemic preparedness, digital health, innovation, access to affordable medicines, traditional, complementary and integrative medicine, tuberculosis, healthy lifestyles, mental wellness and resilient health systems.

The official programme will commence with the Senior Officials' Meeting today, where officials will deliberate on the priority areas under the BRICS Health Track and finalise the draft Ministerial Declaration.

This will be followed by the Sixteenth BRICS Health Ministers' Meeting tomorrow, chaired by Union Minister of Health and Family Welfare JP Nadda, during which Health Ministers will deliberate on key global and regional public health priorities and consider the adoption of the Sixteenth BRICS Health Ministers' Declaration.

On Friday, India will host a high-level side event titled "BRICS Dialogue: From Digital Health Records to AI-Enabled Healthcare - Strengthening the Continuum of Care through Interoperable Data Infrastructure and Responsible Artificial Intelligence." This session will focus on leveraging

interoperable digital health infrastructure and responsible artificial intelligence to strengthen continuity of care and build future-ready health systems across BRICS countries.

**PIB/0543**

**SANJIO EP-1 21.07.2026**
**PARLIAMENT V/C**

**(VC ENG/HIN ANAND KUMAR)**

***The proceedings of both the Houses of Parliament were marred by the repeated adjournments for the second consecutive day of the Monsoon session. Both the Houses were adjourned thrice following Opoosition uproar. The opposition parties were sloganeering on the NEET paper leak case and other issues. Due to the disruptions, Question Hour and Zero Hour in both the Houses could not taken up. In the Lok Sabha, Speaker Om Birla and subsequently the Presiding Officers repeatedly urged the protesting members to maintain decorum in the House and allow it to take up listed business. But as the pandemonium continued, the House had to be adjourned for the day. The scene was no different in Rajya Sabha. Despite repeated appeals by Rajya Sabha Chairman CP Radhakrishnan and Deputy Chairman Harivansh, the protesting members continued with their sloganeering, leading to adjournment of the House. With Suparna Saikia, Anand Kumar, Akashvani News, Delhi.***

**<><>Anand/Suparna/1941**

**SANJIO EP-I 20.07.26**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very rainfall over Gujarat Region, East Rajasthan and Madhya Maharashtra during the next two days. The met department has predicted heavy rainfall over Assam, Meghalaya, Bihar, Gangetic West Bengal, Uttarakhand, Vidharbha, West Rajasthan during the next three days. According to IMD conditions of thunderstorm accompanied with lightning and gusty winds will prevail over Andhra Pradesh, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. A fresh spell of rain brought relief from heat to the people of Delhi. IMD also forecast a generally cloudy sky tomorrow for Delhi. According to the Weather Agency, the maximum temperature will be around 31 to 33 degree Celsius in the

National Capital while the minimum temperature will hover around 24 to 26 degree Celsius tomorrow.

**<<<>>> SHIVANG/AMAN/2001**